# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 27 ఏప్రిల్ ,2024,పేజీలు 05


## సమస్యలకు పరిష్కారం కనుగొనడమే ఇన్నోవేషన్

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్26, సూర్య మేజర్**

ప్రకృతిలోనే అనేక ఆవిష్కరణలు ఉంటాయని, మనం ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం కనుగొనడమే ఇన్నోవేషన్ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరానికి జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఆవిష్కరణలపై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ఆదిమానవుడి నుండి ఆధునిక మానవుని వరకు మానవులు ఎదుర్కొన్న సమస్యలను వినూత్న ఆవిష్కరణల ద్వారా పరిష్కరించడం జరిగిందని, ఉదయం నిద్ర లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ప్రతి అంశంలో సైన్స్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆవిష్కరించిన అంశం చిన్నదైనా, పెద్దదైనా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. తరువాయి....2లో

## బెల్లంపల్లి ఏ ఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్ ను పరిశీలించిన డీసీపి అశోక్ కుమార్

**-హెడ్ క్వార్టర్స్‌లో సిబ్బంది క్వాటర్స్ రినవేషన్కు ఆదేశం**



**బెల్లంపల్లి, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ను మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఖాళీగా ఉన్న క్వాటర్లను పరిశీలించారు. 1991 ప్రాంతంలో నిర్మించిన క్వార్టర్స్ పూర్తిస్థాయిలో సౌకర్యంగానే ఉన్నాయని వాటి వల్ల ఎలాంటి ఇబ్బందులు లేవని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ రామగుండం ఏసిపి ఎస్ సురేంద్ర, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 1991 ప్రాంతంలో హెడ్ క్వార్టర్స్ లో నిర్మించిన 313 ఓటర్లను డిసిపి పరిశీలించారు. వీటిని పోలీస్ సిబ్బందికి కేటాయించేందుకు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతే కాకుండా బెల్లంపల్లి ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎంతో పేరుగాంచిన ఈ హెడ్ కోటర్స్ ను ఇక్కడే కొనసాగించేందుకు అనుకూల వాతావరణం ఉందా అని అందుకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏసిపి ఎస్ సురేంద్ర ను డిసిపి ఆదేశించారు. అనంతరం ఏ ఆర్ ఏ సి పి ఎస్ సురేంద్ర తో కలిసి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తో కలిసి పరిశీలించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్ఎఫ్ సెంట్రల్ ఫోర్స్ పోలీసులు ఉండేందుకు అనుకూలంగా ఉందని సింగరేణి ఎల్లందు క్లబ్ ను సింగరేణి గెస్ట్ హౌస్ ను ఆయన పరిశీలించారు. ఈ దాదాపు 100 మందికి పైగా పోలీస్ సిబ్బంది ఉండేందుకు అనుకూలంగా ఉన్నాయని ఇతర ఏర్పాటు చేయాలని ఆయన పోలీస్ అధికారులు ఆదేశించారు ఆయన వెంట రామగుండం ఏసీపీ ఎస్ సురేంద్ర ,బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ బెల్లంపల్లి ఏ ఆర్ ఆర్ ఐ లు వామన మూర్తి,సంపత్, బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై డి రమేష్ ఏఆర్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

గ్రూప్ -1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆయన గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్ష నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో తప్పనిసరిగా సరిపడినంత ఫర్నిచర్, సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు ఉండాలని సూచించారు. పరీక్ష జరిగే సమయంలో పరిక్షా కేంద్రానికి 200 మీటర్ల లోపు జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ పత్రాల తరలింపు సమయంలో పోలీసు శాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో పోలీసు భద్రతను కల్పించాలని అన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆయా రూట్లలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా నిరంతరం సరఫరా చేయాలనీ విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎటువంటి వైద్యపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు



అత్యవసర వైద్య సిబ్బంది మందులు, ఓఆర్ఎస్ పాకెట్స్ లను అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేసి పరీక్షలను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, డీఈవో రవీందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మైసంపేట్ రాంపూర్ పునరావాస గ్రామాలను సందర్శించిన అధికారులు

**కడెం,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

మైసంపేట్ రాంపూర్ పునరావాస గ్రామాల తరలింపు కొరకు ఏర్పాటుచేసిన గృహాలను విజిలెన్స్ పిసిసిఎఫ్ ఎలు సింగ్ మెరు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రాంతంలో సందర్శించారు. ఈ సందర్భంగా కడెం మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామ సమీపంలో మైసంపేట్,రాంపూర్ గ్రామాల పునరావాసితుల కొరకు అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇళ్లను పరిశీలించారు. గ్రామాల తరలింపు పట్ల ఆయా గ్రామాల గిరిజనులను వారి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన ఇళ్లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని గిరిజనులకు వివరించారు. గ్రామాల తరలింపు ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిపిటి శాంతారామ్,ఎఫ్డిఓ భవానిశంకర్ అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

శనివారం 27 ఏప్రిల్ 2024

## పోలీసుల తనిఖీలో ఒక్క లక్ష 90,000 నగదు స్వాధీనం




**సారంగాపూర్ ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని చించోలి బి చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా బోరిగాం గ్రామానికి చెందిన పత్తిరెడ్డి పోతారెడ్డి అనే వ్యక్తి వద్ద రూ 1,90,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వద్ద సరైన ధ్రువపత్రాలు లేనందున ఈ నగదును నిర్మల్ కలెక్టర్ ఆఫీస్ నందు ప్రత్యేక అధికారికి అప్పజెప్పినట్లు పేర్కొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## ఉచిత శ్వాసకోశ చికిత్స శిబిరం

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని మంగళగిరి బజార్,చెరువు కట్ట,బైపాస్ రోడ్ లో గల సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఆదివారం మంచిర్యాల లయన్స్ క్లబ్,బాలాజీ చెస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శ్వాస కోశ సంబంధిత వ్యాధి గ్రస్తులకు ఉచిత చికిత్స శిబిరంను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోగలరని లయన్స్ క్లబ్ సభ్యుల కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్



**జైనూర్ ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండలం షాంపూర్ గ్రామానికి చెందిన ఉట్నూర్ వైస్ ఎంపీపీ ధవులే బాలాజీ సోదరులు కూతురు వివాహం హె కే జిన ఫంక్షన్ హాల్లో జరగగా ఈ వివాహ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ హాజరు అయి నూతన వధూవరుల ఆశీర్వదించారు.

## వాహనాలు తనిఖీ చేసి ఎస్సై నవీన్

**సిరికొండ ,ఏప్రిల్ 26 ,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో శుక్రవారం ఎస్సై నవీన్ అధ్వర్యంలో పలు వాహనాలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ లైసెన్సులు బండి పేపర్లు ఉండాలి ఎలిమెంట్ ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో వివిధ వాహనాలను తనకు చేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పాల్గొన్నారు.



# సమస్యలకు పరిష్కారం కనుగొనడమే ఇన్నోవేషన్

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మొదటి పేజీ తరువాయి...**

వేసవి శిబిరం నుండి వెళ్లేటప్పుడు పుస్తకాల్లో నేర్చుకున్న సిద్ధాంతపరమైన విషయాలను ఇక్కడ నేర్చుకునే ప్రయోగాత్మక విషయాలను కలిపి అన్వయించుకొని విషయ అవగాహన ఏర్పరుచుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉపయోగపడే కృత్యాలు చేయడం ద్వారా వాటిని నిజజీవితంలో ఉపయోగపడే ఆవిష్కర్తలుగా ఎదగాలని, శిబిరం నిర్వహణకు అవసరమైన వనరులను అందించడం




జరుగుతుందని తెలిపారు. జిల్లా సైన్స్ కేంద్రం ద్వారా విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తుందని, భవిష్యత్తులో జిల్లా సైన్స్ కేంద్రానికి అనుబంధంగా జిల్లా సైన్స్ మ్యూజియం, పార్క్ వంటివి ఏర్పాటుకు ప్రయత్నాలు చేసి ఇంకా సైన్స్ విద్యార్థులకు మరింత చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవికాలంలో తగు జాగ్రత్తలు వహిస్తూ విద్యార్థులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రయోగాత్మక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. పనిని కష్టంగా చేయడం ఆదిమానవుని లక్షణం అయితే స్మార్ట్ వర్క్ చేయడం నాగరిక




మానవుని ప్రగతికి చిహ్నమని అన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా రోబోటిక్స్ ఆటోమేషన్ లపై విశాల్, బీబాక్స్, సీనియర్ రోబోటిక్ మెంటర్ అవగాహన కల్పించడం జరిగిందని,2 రోజులు రోబోటిక్స్లో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గురుత్వాకర్షణ శక్తిపై కృత్యాధారంగా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ జాకీర్ హుస్సేన్, కె. తిరుపతి, రాజేశం, ఉపాధ్యాయులు కృష్ణ, కుమార్, హరిప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అర్హులైన వాళ్ళు అందరూ ఓటు హక్కు వినుయోగించుకోవాలి

### -అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వి.రాములు

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్ :**

మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ లో ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ శుక్రవారం ప్రారంభం అయింది.మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామపంచాయతీ లో పోలింగ్ కేంద్రం 128 పరిధిలో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వి. రాములు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అసిస్టెంట్



రిటర్నింగ్ అధికారి రాములు మాట్లాడుతూ అర్హులు అయినా ప్రతిఒకరు తమ ఓటు హక్కు వినుయోగించుకోవాలని కోరారు.

### సీనియర్ సివిల్ జడ్జికి
## న్యాయవాదుల వీడ్కోలు

**నిర్మల్ ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్**

సీనియర్ సివిల్ జడ్జిగా పని చేసిన కే.అజేష్ కుమార్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి కర్ణ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సివిల్ జడ్జిగా అత్యుత్తమ సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి భవిష్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, సర్వారెడ్డి, వంశీ, గంగాధర్, రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నారీ సేన గ్లోబల్ ఉమెన్ ఫోరమ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి




**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా హైటెక్ సిటీ ప్రాంతంలో నారీ సేన గ్లోబల్ ఉమెన్ ఫోరమ్ ఆర్గనైజేషన్, నారీ సేన లీగల్ అడ్వైజర్ పేరం అలేఖ్య నటేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పాలుగోన్నా స్థానిక న్యాయవాదులు మాట్లాడుతూ నారి సేన కరోనా సమయంలో ఎంతోమందికి భోజనాన్ని ,ఎంతోమంది స్కూల్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు,బ్యాగులు,మారుమూల గ్రామాలలో మహిళలకు చీరలు అందిచ్చారని న్యాయవాదులు ప్రశంసించారు.తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని న్యాయవాదులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండవరపు జగన్,మాజీ వైస్ ప్రెసిడెంట్ సుంకర భుజంగరావు,న్యాయవాదులు గద్దం చాణక్య,రవీందర్,నారీ సేన ప్రెసిడెంట్ బొప్పులత,చార్టర్ ప్రెసిడెంట్ శివ కీర్తి,మెంబర్ రేణుక,భారతి తదితరులు పాలుగోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**నిర్మల్ ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నాయకుల చేరికలు పోటా పోటీగా కొనసాగుతున్నాయి. నిర్మల్ డీసీసీ అధ్యక్షులు



కూచాడి శ్రీహరి రావు సమక్షంలో శుక్రవారం పట్టణంలోని ద్యాగవాడ మాజీ కౌన్సిలర్ గోపు గోపి, బ్రహ్మపురి మాజీ కౌన్సిలర్ నేర్ల అరుణ్ కుమార్, ఇంద్రనగర్ మాజీ కౌన్సిలర్ ధర్మాజీ శ్రీనివాస్ లు వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షులు వారికి పార్టీ కండువా వేసి ఘనంగా స్వాగతం పలికారు.

## ఉపాధి హామీ కూలీలకు బాల్య వివాహాలు, ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహనా సదస్సు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 26 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ మండలం లోని చిలాటి గూడా గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు



అవగాహన సదస్సును నిర్వహించడంజరిగింది.మహిళలకు ,పురుషులకు మహిళ సాధికారత పై భేటీ బచావో భేటీ పడావో పై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇట్టి అవగాహన కార్యక్రమములో మహిళ సాధికారత కేంద్రం అవశ్యకత, బాల్య వివాహల పట్ల అందరికి అవగాహన ఉండాలని అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలనీ, వయసు నిండకముందు వివాహం చేసినట్లయితే వారు శిక్షార్హులు అవుతారని, బాల్య వివాహాలను ఎవ్వరు కూడా ప్రోత్సహించ కూడదని, ఎక్కడైనా బాలవివాహాలు జరిగితే 1098 నెంబర్ కి ఫోన్ చేసి చెప్పాలని, చెప్పిన వారి పేరు రహస్యంగా ఉంచబడుతుందని చెప్పడం జరిగింది అలాగే మహిళలు పని చేసే చోట లైంగిక వేదింపులు, గృహ హింస కి గురైనట్లయితే 181 నెంబర్ కి ఫోన్ చేయవచ్చని ఆడపిల్లలను చదువుతో పాటు అన్ని రంగాల్లో అబ్బాయిలతో సమానంగా పెంచాలని తల్లి దండ్రులకు చెప్పడం జరిగింది. 10 సంవత్సరాల లోపు ఆడపిల్లల భవిష్యత్తుకోసం సుకన్య సమృధి యోజన స్కీం చాలా ఉపయోగ పడుతుందని సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన అటల్ పెన్షన్ యోజన అందరు కట్టుకోవాలని చెప్పడంజరిగింది.అలాగే వడదెబ్బ తగిలితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది జెండర్ స్పెషలిస్ట్ రాణి, జెండర్ స్పెషలిస్ట్ రాజేశ్వరి, ఫైనాన్సియల్ లిటరసీ సాగర్, గ్రామ కార్యదర్శి సుమలత,పోస్ట్ మెట్రిక్ బీసీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి మధుకర్ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్ ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తామని ఎస్పీ జానకి షర్మిల



అన్నారు. నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కిరణ్ రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించాడు. యాక్సిస్ బ్యాంకు వారు పోలీసు శాలరీ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ 30 లక్షల చెక్కును, ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం రూ.4లక్షల చొప్పున రూ .8 లక్షల చెక్కులను శుక్రవారం హోంగార్డు కుటుంబ సభ్యులకు ఎస్పీ అందించారు.

## సెలవు రోజుల్లో పాఠశాలలు నడిపితే ఆందోళనలు చేపడతాం: ఏబీవీపీ

**నిర్మల్ ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

సెలవు రోజుల్లో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ పాఠశాలలు నడిపితే తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏబీవీపీ నాయకులు శశి హెచ్చరించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 24 నుండి జూన్ 11 వరకు సెలవులు కావడంతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపే స్కూల్ యొక్క గుర్తింపు రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని డిమాండ్ చేశారు.



## నూజివీడు సీడ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమం

**లోకేశ్వరం,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**







నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో నూజివీడు సీడ్స్ కంపెనీ పుష్పల్ ఎన్పి-9153 వరి రకమును గ్రామానికి చెందిన బి.నడ్పి సాయన్న వ్యవసాయ క్షేత్రంలో రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంపెనీ డి.ఆర్.ఎం రామ్మోహన్ మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ రైతు సేవలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు శుభకాంక్షలు తెలియజేస్తూ నూతన వరి వంగడం పుష్పల్ ఎన్పి-9153 అనే రకం మిగతా రకాల వంగడాల కంటే అధిక దిగుబడి వస్తుందన్నారు.అలాగే పుష్పల్ గురించి వివరిస్తూ ఈ రకం ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని రైతుకి మంచి ఆధాయాన్ని చేకూరుస్తుందని తెలియజేసారు అలాగే రైతు మాట్లాడుతు ఇప్పుడున్న వాతావరణాన్ని తట్టుకుని గింజ కూడా రాలకుండా అన్నీ రకాల తెగుళ్ళని తట్టుకుని మంచి ఆరోగ్యవంతమైన పంట వచ్చిందకు రైతు హర్షం వ్యక్తపరిచాడు.ఇట్టి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్స్ మరియు ,ఎస్ఎస్ఓ బ్యాగటి సాయినాథ్ పాల్గొని విజయవంతం చేసారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది చొప్పదండి శ్రీనివాస్ నియామకం


**బెల్లంపల్లి, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పేరుపొందిన చొప్పదండి శ్రీనివాస్ బెల్లంపల్లి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏ జి పి)గా ప్రభుత్వం నియమించడం జరిగింది.ఈ సందర్భంగా బెల్లంపల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులు సీనియర్ న్యాయవాది చొప్పదండి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సన్మానం ఉద్దేశించి ఏజిపి చొప్పదండి శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్లంపల్లి కోర్ట్ నందు సీనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నాను నన్ను ప్రభుత్వం గుర్తించి ఏజీపీగా అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఏజిపిగా ప్రభుత్వానికి సంబంధించినటువంటి సివిల్ కేసులను పరిష్కరించడం జరుగుతుందని నాకు ఇచ్చినటువంటి ఏజీపీ బాధ్యతను బాధ్యతయుతంగా నిర్వహిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గోపి కిషన్ సింగ్ ఠాగూర్, చిప్ప మనోహర్ మరియు రాము బాలకృష్ణ గోలి శ్రీనివాస్,కే రాజేష్, ఎస్.వి నరసింహారావు, సునీల్ కుమార్, చేను రవి, సౌమ్య తో పాటు న్యాయవాదులందరు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు

**నిర్మల్ ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**



ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర కేజీబీవీ ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని డి ఇ ఓ రవీందర్ రెడ్డి తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 613 మంది విద్యార్థులకు 542 మంది విద్యార్థులు 88.42% ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 620 మంది విద్యార్థులకు 557 మంది విద్యార్థులు 93.06% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు.

## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ

**నిర్మల్ ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఈనెల 28న వరంగల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ తె.ర.వే ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. లౌకిక విలువలు సాహిత్యం అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించడం జరుగుతుందని కవులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో దామెర రాములు, హనుమంతు, వెంకట్, నారాయణ, పత్తి శివప్రసాద్, జగదీశ్వర్,తదితరులున్నారు.



సూర్య www.suryaa.com
శనివారం 27 ఏప్రిల్ 2024

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్**



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులకు ఈవీఎం యంత్రాల పనితీరు, ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఎన్నికకు ముందే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్లి వారికి కేటాయించిన రూట్ మ్యాప్ ను సరిపోల్చుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, విద్యుత్ ఫర్నిచర్ వంటి సౌకర్యాలను పరిశీలించాలని తెలిపారు. సెక్టోరల్ అధికారులు ఎన్నికల రోజున తప్పకుండా ఒక పోలింగ్ కేంద్రంలో మాక్ పోలింగ్ లో పాల్గొనాలని ఆదేశించారు. పోలింగ్ తర్వాత ఖచ్చితంగా సి ఆర్ సి ప్రక్రియను చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సంఖ్య, పోలింగ్ అధికారులకు సంబంధించిన పేరు సెల్ నెంబర్లతో కూడిన సమాచారాన్ని ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ శాతానికి సంబంధించిన వివరాలను సమయానికి పంపాలని ఆదేశించారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి మూడు సెట్ల ఈవీఎంలు అందజేస్తామని, ఎన్నిక జరుగుతున్న సమయంలో ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు ఏర్పడినట్లయితే పై అధికారుల ప్రోటోకాల్ ప్రకారమే ఈవీఎంలను మార్చాలని సూచించారు. పోలింగ్ సమయంలో సెక్టోరల్ అధికారులు ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని రెండుసార్లు సందర్శించాలని ఆదేశించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాసులు ఈవిఎం ల పనితీరు, ఎన్నికలలో సెక్టోరల్ అధికారుల విధులపై వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ భుజంగ్ రావు, నిర్మల్, భైంసా, ఉట్నూర్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, జివాకర్, సెక్టో రల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**తానూర్,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం భోసి గ్రామంలో నూతన మహాదేవుని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమేశ్వరుని ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని,ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బిజెపి నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రల్ 26,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, ఎ.పి.ఓ.లు, ఏ.ఈ.లు, ఈ.ఈ.లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, స్వచ్ఛమైన భావితరాలను అందించే పాఠశాలలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో 400 పాఠశాలలకు అడ్వాన్స్ నిధులు మంజూరు చేయగా 356 పాఠశాలలలో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యవసర, నిర్వహణ పనులలో భాగంగా ప్రాథమిక, మౌళిక సదుపాయాల బలోపేతం, బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యాల కల్పన, మరమ్మత్తులు, ఇప్పటికే ఉండి పనిచేయని మూత్రశాలల పున:రుద్ధరణ, నిర్వహణ, తరగతి గదుల విద్యుదీకరణ, పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానళ్ల ఏర్పాట్లు, పాఠశాల నిర్వహణ, ఏకరూప దుస్తులు తయారు తదితర సౌకర్యాల కల్పన లక్ష్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పని చేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయుల పేరిట సంయుక్త బ్యాంక్ ఖాతా తెరిచి లావాదేవీలను నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. పనులతో పాటు పాఠశాలల నమోదు ప్రక్రియ, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని, పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల పురోగతిపై ఫొటోలు తీసి భద్రపరచి పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. ప్రత్యేక ఆడిట్ జరిగిన సమయంలో ప్రతి బిల్లును పరిశీలించడం జరుగుతుందని, ఈ క్రమంలో పనులకు సంబంధించిన బిల్లులను ఖచ్చితంగా నమోదు చేయాలని, రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు ప్రారంభం అయిన తరువాత మధ్యాహ్న భోజన పథకం, ఉపాధ్యాయులు హాజరు, పనితీరు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి చేసిన పనుల విలువపై పన్నులు మినహా నిబంధనల మేరకు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని, పనుల సంబంధిత రికార్డులను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పాఠశాల పరిధిలో బడి బయట పిల్లలందరినీ నమోదు చేసి వారు తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి


**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల,ఏప్రల్ 26,సూర్య మేజర్ న్యూస్ :**

లోక్సభ ఎన్నికలు-2024 నేపథ్యంలో జిల్లాలోని మంచిర్యాల,




చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగునున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది 2వ ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల పరిశీలకులు సమీర్ నైరంతర్య సమక్షంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రా హు ల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ప్రత్యేక



ఉప పాలనాధికారి (ఎల్.ఎ.,ఆర్&ఆర్) డి.చంద్రకళలతో కలిసి పోలింగ్ సిబ్బంది 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజకవర్గంలో 227, 004 - మంచిర్యాల నియోజకవర్గంలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లీ సెగ్మెంట్లకు పోలింగ్ సిబ్బంది 2వ ర్యాండమైజేషన్లో 888 మంది ప్రిసైడింగ్ అధికారులు, 888 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు,1 వేల 776 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారుల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, సిబ్బందికి ఎస్.ఎం.ఎస్. తో పాటు సంబంధిత ఉత్తర్వులను అందించడం జరుగుతుందని, ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్టర్ అధికారులకు ఈవీఎం కమిషన్ గురించి శిక్షణ కార్యక్రమం

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్26,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని జిల్లా సైన్స్ కార్యాలయంలో మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ సెగ్మెంట్ సంబంధించిన సెక్టర్ అధికారులకు ఈవీఎం కమిషన్ గురించి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వి రాములు, మంచిర్యాల తహసీల్దార్ రమేష్,నస్పూర్ తహసీల్దార్ శ్రీనివాస్,హాజిపూర్ తహసీల్దార్ సతీష్,లక్సట్టిపేట్ తహసీల్దార్ రాఘవేంద్ర, దండేపల్లి తహసీల్దార్ సంధ్య రాణి,మాస్టర్ ట్రేడర్స్ రెవెన్యూ సిబ్బంది,సెక్టర్ అధికారులు పాలుగోన్నారు.



## ఫిర్యాదులు,దరఖాస్తులపై తక్షణమే స్పందించాలి

### - పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల పరిశీలకులు సమీర్ నైరంతర్య



**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్26, సూర్య మేజర్ న్యూస్ :**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరుగనున్న లోకసభ ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, దరఖాస్తులపై తక్షణమే స్పందించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల పరిశీలకులు సమీర్ నైరంతర్య



అన్నారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్) డి.చంద్రకళతో కలిసి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, సి-విజిల్, వీడియో పరిశీలన, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, వెబ్ కాస్టింగ్, మీడియా సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల పరిశీలకులు మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కేటాయించిన విధులను నిర్వర్తించాలని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని, జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, ఇతర ఎన్నికల సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి రిజిస్టర్లలో నమోదు చేయడంతో పాటు అధికారులకు వెంటనే సమాచారం అందించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, కంట్రోల్ రూమ్, సి-విజిల్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 ద్వారా అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సి-విజిల్ ద్వారా ఎన్నికల నిబంధనల ఉల్లంఘన, ఇతర ఫిర్యాదులను 100 నిమిషాల వ్యవధిలోగా పరిష్కరించాలని తెలిపారు. చెల్లింపు వార్తలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం జరుగుతుందని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రకటనల కొరకు సువిధ ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో అనుమతి మంజూరు చేసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. శాటిలైట్/కేబుల్ ఛానెల్స్ వార్తలను పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మికశాఖ కమీషనర్ వినీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్26, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికష్ణతో కలిసి గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులు,



తహశిల్దార్లతో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లాలో 262 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని, ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు 105, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 130, డి.సి.ఎం.ఎస్.కు 27 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పని చేసి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం నీడ, త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాల కల్పనతో పాటు ఎలక్ట్రానిక్ కాంటా, గన్నీ సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కల్లాల్లో శుభ్రపర్చుకొని, తప్ప, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలకు లోబడి తేమ శాతం ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు కొనుగోలు ప్రక్రియలో సందేహాలు, ఫిర్యాదుల కొరకు కంట్రోల్ రూమ్ నం.6303928682 లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్, తహశిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### - జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి

**సారంగాపూర్ ఏప్రిల్ 26 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జాం గ్రామంలో ఎంపీ అభ్యర్థి సుగుణక్కకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుగుణక్క గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికల్లా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జామ్ గ్రామ అధ్యక్షులు నాయుడి భూమన్, నాయకులు లస్మన్న, ప్రవీణ్, రాము, గంగయ్య, మహేష్, సుదర్శన్, శ్రీనివాస్, లక్ష్మజి,రాజు, పవన్, వినేష్,వడ్డపల్లి రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్చుతగ్గులు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

### - విద్యుత్ శాఖ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్ణాటి వరుణ్ రెడ్డి




**మంచిర్యాల,ఏప్రిల్26, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో హెచ్చుతగ్గులు, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని విద్యుత్ శాఖ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్ణాటి వరుణ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఓ%డ%ఎం సిబ్బంది అవగాహన, శిక్షణ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. శేషారావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం అయిందున



ట్రాన్స్ఫార్మర్ల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని, వడగాల్పుల కారణంగా విద్యుత్ తీగలు దెబ్బతినకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిశ్రమలు, నివాస గృహాలు ఇతరత్రా అన్ని కేటగిరీలకు నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించాలని, మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో ముందుస్తుగా విద్యుత్ నిలిపివేసే సమయాన్ని తెలియజేయాలని, చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

### - డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీ హరి రావు

**నిర్మల్ ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు డీసీసీ క్యాంపు కార్యాలయంలో శ్రీహరి రావు అధ్యక్షతన నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల మేనిపోస్టు గ్యారంటీ కార్డు లను మండల వారీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కొరకు అను నిత్యం పాటు పడే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందీస్తుందని అన్నారు.ప్రతీ ఒక్క కార్యకర్త తమ తమ భూత్ స్థాయి నుండి ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ,, చేయబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ,కలిసి కట్టుగా సమిష్టిగా కృషి చేసి,కాంగ్రెస్ పార్టీ గెలుపు కు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పురపాలక అధ్యక్షులు గండ్రత్ ఈశ్వర్ ,మాజీ పురపాలక అధ్యక్షులు అప్పాల గణేష్ చక్రవర్తి ,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్ ,సీనియర్ నాయకులు అర్జుమంద్ అలి,పట్టణ అధ్యక్షులు చిన్ను ,సాదా సుదర్శన్ ,వివిధ మండల ఎంపీటీసీ లు ,జెడ్పిటీసీ లు ,ఎంపీపీ లు ,వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు ,పట్టణ కౌన్సిలర్లు ,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ,మాజీ కౌన్సిలర్లు,వివిధ ఆలయ చైర్మన్ లు ,నాయకుకు ,కార్యకర్తలు పాల్గొన్నారు.